# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 337 | వరంగల్ | సోమవారం, 19 అక్టోబర్ 2026 | పేజీలు : 02







# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

- **ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు**
- **ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడి, పాడిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**పాలకుర్తి వాణి, తొర్రూరు :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని తొర్రూరు పట్టణంలో సంబరాలు అంబరాన్నంటాయి. పట్టణమంతా విద్యుత్ దీపాల వెలుగులతో కళకళలాడగా, పండుగ వాతావరణం ప్రజల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు, మహిళల కోలాటాలు, బతుకమ్మ పాటలు, సంప్రదాయ నృత్యాలతో తొర్రూరు పట్టణం పండుగ శోభను సంతరించుకుంది. సద్దుల బతుకమ్మ వేడుకలకు పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆడపడుచుల్లో ఆనందోత్సాహాలను నింపారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ, పాటలు పాడుతూ పండుగ సంబరాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.



**దర్దేపల్లిలో ...**

పాలకుర్తి వాణి, పాలకుర్తి : పాలకుర్తి మండలం దర్దేపల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ, పాటలు పాడుతూ పండుగ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలందరితో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

**నాంచారి మడూరులో..**

తొర్రూరు మండలం నాంచారి మడూరు గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. ఈ వేడుకల్లో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాల్గొన్నారు.







## అమెరికాలో అట్టహాసంగా వెటా ఆధ్వర్యంలో

# సద్దుల బతుకమ్మ సంబరాలు

- **తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పిన వేడుకలు**
- **మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**
- **వెటా ఫౌండర్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు**

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** సాన్ రామన్, అమెరికా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు అమెరికాలోని సాన్ రామన్‌లో ఘనంగా జరిగాయి. విండిమియ్యార్ రాంచ్ మిడిల్ స్కూల్‌లో వెటా (WETA - Women Empowerment of Telugu Association) ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. వెటా ఫౌండర్ & చైర్మన్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు అమెరికాలో నివసిస్తున్న తెలుగు ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై బతుకమ్మ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిని ఆరాధించే సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను విదేశీ గడ్డపై సైతం అదే సంప్రదాయబద్ధమైన ఉత్సాహంతో నిర్వహించడం విశేషం. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు, సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొన్న మహిళలు, బతుకమ్మ పాటలు, ఆటపాటలతో కార్యక్రమ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. తెలంగాణ సంస్కృతీ వైభవాన్ని ప్రతిబింబించేలా సాగిన ఈ వేడుకలు ప్రవాస తెలుగు ప్రజల్లో ఆనందోత్సాహాలను నింపాయి. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుంచి ముఖ్య అతిథిగా కోదాడ శాసనసభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను మరిచిపోకుండా వాటిని భావితరాలకు అందించేందుకు ప్రవాస తెలంగాణ మహిళలు చూపిస్తున్న ఆసక్తి, అభిమానం ప్రశంసనీయమని ఈ వేడుకలు చాటిచెప్పాయి.



**మహిళల ఐక్యతకు, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు ప్రతీక**

వెటా ఫౌండర్ & చైర్మన్ శ్రీమతి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు తెలంగాణ మహిళల ఐక్యతను, సాంస్కృతిక వారసత్వంపై వారికున్న అభిమానాన్ని చాటిచెప్పాయి. పూల పండుగ బతుకమ్మను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడం ద్వారా తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతను, ఆనందాన్ని విదేశీ గడ్డపై ప్రతిబింబించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు కేవలం రాష్ట్రానికే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. ముఖ్యంగా విదేశాల్లో పెరుగుతున్న తెలుగు యువతరానికి తమ మూలాలు, సంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యతను పరిచయం చేయడంలో ఈ వేడుకలు దోహదపడుతున్నాయి. సాన్ రామన్‌లో నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబరాలు పూల పరిమళంతో, పాటల సందడితో, మహిళల ఉత్సాహంతో పండుగ వాతావరణాన్ని నింపాయి. తెలంగాణ సంస్కృతి వైభవాన్ని అమెరికాలో ఘనంగా చాటిచెప్పిన ఈ వేడుకలు ప్రవాస తెలుగు ప్రజలకు మధుర జ్ఞాపకంగా నిలిచాయి.



































Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341